విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 13, మే 2023

విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ పుస్తకాలు

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం సమ్మర్ క్యాంపు పుస్తకాలు మంజూ రు చేసినట్లు ఎంఈఓ అనురాధ తెలిపారు. విద్యార్థులు తాము నేర్చుకున్న విద్యను మర్చిపోకుండా ఉండేందుకు సెలవుల్లో సరదాగా సమ్మర్ క్యాంపు పేరుతో ప్రభుత్వం మండలంలోని 3,4,5 తరగతి చదివిన 533మంది విద్యార్థుల కోసం పుస్తకాలను మంజూరు చేసింద న్నారు.శుక్రవారం ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేయడం జరిగింది ప్రధానోపాధ్యాయుడునాగేశ్వరరావు, సిఆర్పి సిద్ధమ్మలు పాల్గొన్నారు.

నాడు నేడు పనుల పరిశీలన

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : మనబడి నాడు నేడు కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆ శాఖ ఏఈ ప్రవీణ్ కుమార్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పాఠశాలలకు రెండో విడత రూ. 5.20 కోట్లు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. ఉయ్యాలవాడ, మాయ లూరు, బోడెమ్మనూరు, హరివరం, కొండపల్లె ఉన్నత పాఠశాలలు, పెద్దయమ్మ నూరు, ఆర్.జంబులదిన్నె, నర్సిపల్లె, రూపనగుడి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశా లల్లో పనులు జరుగుతున్నట్లు వెల్లడించారు. తొమ్మిది రకాల అభివృద్ధి పనులు పాఠశాలలు పున ప్రారంభనాటికి పూర్తిచేసేలా చర్యలు తీసుకున్నట్లు ఏఈ స్పష్టం చేశారు.ఈయన వెంట ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీకాంత్ రెడ్డి ఉన్నారు.

నూతన చర్చి ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : మండలంలో ని కృష్ణాపురం గ్రామంలో నూతన క్రీస్తు సంఘం చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి హాజరు కావడంతో గ్రామ నాయకులు చర్చి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది. చర్చి నందు ప్రార్థనా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్ప భువనేశ్వర్ రెడ్డి, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు గ్రామ సర్పంచ్ లు, గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

వివాహ మహోత్సవం : పట్టణంలోని చౌడేశ్వరి మాత ఫంక్షన్ హాల్ నందు వడ్ల రామాపురం గ్రామంకు చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బేతం శేషిరెడ్డి కుమారుడి వివాహ మహోత్సవంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ విహవా మహోత్సవంలో శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్ప భువనేశ్వర్ రెడ్డి, జెడ్పిటిసి సభ్యులు, మండ లం, పట్టణ పార్టీ అధ్యక్షులు, ఎంపీపీ, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు, గ్రామ నాయకులు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు ఎత్తున పాల్గొన్నారు.

సబ్సిడీపై జింకు, జిప్సం పంపిణీ

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : మండలంలోని రైతు భరోసా కేంద్రం నందు మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఆంజ నేయ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో ప్రతి ఆర్బికే లో రసాయనిక ఎరువులు,పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, పిల్లి పెసర అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులకు మొక్కజొన్న విత్తనాలను జింకు, జిప్సం 50శాతం సబ్సిడీపై ఇవ్వవలసిందిగా తీర్మానించడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడ్వైజరి బోర్డు మెంబర్ రాజమోహన్ రెడ్డి, పశు సంవర్ధక శాఖ అధికారి శివసాగర్ రెడ్డి,పట్టు పరిశ్రమ శాఖ అధికారి అరుణ,వ్యవసాయ శాఖ సిబ్బంది, అడ్వైజరీ బోర్డు నంబర్స్, రైతులు పాల్గొన్నారు.

భూసారం పెంచేందుకు పచ్చిరొట్ట ఎరువులు

విశాలాంధ్ర - శిరివెళ్ల : సేంద్రియ పద్ధతుల్లో భూమిలోని సారాన్ని పెంచేందుకు పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, పిల్లిపెసర, జనుము వంటి అపరాల సాగు భూసారాన్ని మెరుగుపరుస్తుందని మండల వ్యవసాయ అధికారి సుధాకర్ స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆయన మండల స్థాయి సంఘ సభ్యులకు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50శాతం సబ్సిడీతో వ్యవసాయ శాఖ జీలుగ విత్తనాలను అందిస్తున్నదని రైతులు సద్వినియోగం చేసుకొ వాలన్నారు.వరి ఇతర పంటల సాగులో దిగుబడుల పెరుగుదలకు కేవలం రసాయనిక ఎరువులను మాత్రమే వినియోగిస్తున్నారని అవీ మోతాదుకు మించి భూమికి అందించడంతో పంటల దిగుబడిలో పెరుగుదల తగ్గడమే కాకుండా భూమి స్థితిగతుల్లో మార్పులు చెంది చవుడు భూములుగ మార్పు చెందే ప్రమాదం ఉందన్నారు. సేంద్రియ పద్ధతుల్లో భూసారం పెంచడానికి పచ్చిరొట్ట ఎరువులైన జీలుగు, పిల్లిపెసర, జనుము సాగు పై రైతులు దృష్టి పెట్టాలన్నారు. 50 శాతం సబ్సిడీ పై జీలుగా విత్తనాలు పంపిణీ చేస్తూ నేలలను సహజ సిద్ధంగా సారవంతంగా చేసేందుకు పచ్చిరొట్ట సాగును ప్రోత్సహిసూ ఒక్కొక్క ఎకరానికి 10కేజీల ప్యాకెట్ గరిష్టంగా ఐదు ఎకరాలకు 50కేజీల ప్యాకెట్లు పంపిణీ చేసేందుకు వ్యవసాయశాఖ 50రోజుల ముందగానే స్టాక్ సిద్ధం చేసినట్లు ఏఓ సుధాకర్ తెలియజేశారు.

విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి వెళ్ళాలి

విశాలాంధ్ర - వెలుగోడు : విద్యార్థులు ఇంకా బాగా చదివి అత్యున్నత స్థాయికి చేరుకోవాలని జాతీయ బి.సి.సంక్షేమ సంఘము రాష్ట్ర కార్యదర్శి ఎస్.రఘు రాముడు యాదవ్, జిల్లా కార్యదర్శి డాక్టర్ పి.నాగశేషులు, పట్టణ అధ్యక్షుడు పి.నాగేశ్వరరావు యాదవ్ అన్నారు.స్థానిక పెట్రోల్ బంక్ ఎదురుగా వేంపెంట రస్తా లో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేసి నేటికి 5 సంవత్స రాలైన సందర్భంగా, పూలే విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఆయన ఆశయాలను నెరవేర్చే దిశలో భాగంగా జాతీయ బి.సి.సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో శుక్రవారం 10 తరగతి యందు 500 మార్కులు పైగా సాధించిన ప్రతిభ గల విద్యార్థులకు శాలువతో సన్మానించి, మెమోంటో అందజే శారు. వారు మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చే దిశలో విద్యార్థులు క్రమశిక్షణ తో ఉజ్వల భవిష్యత్తు ఏర్పరుచుకోవాలని అన్నారు.అనంతరం మోడల్ స్కూల్ కు చెందిన వేల్పనూరు గ్రామ నివాసి ఎలగాల నాగేశ్వరరావు యాదవ్ కుమార్తె సాయి కీర్తి 536 మార్కులు, వెలుగోడుకు చెందిన కె.స్వామన్న కుమార్తె శివ నందిని 527మార్కులు సాధించిప్రతిభ పురస్కారాలను బి.సి.నాయ కుల చేతుల మీదుగా అందు కున్నారు. ప్రత్యేక బహుమతిగా గోగుల రాము అందుకున్నారు. బి.సి.నాయకు లు సఫ్టైర్ షావ్ నాగన్న, రంగస్వామి, అంకన్న ,ఎల్లయ్య,పేపర్‌శివుడు,వినోద్,రాజేష్,కృష్ణ, ఈశ్వరయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

సీపీఐ పోరాట ఫలితమే జీవో నెంబర్ ఒకటి రద్దు

విశాలాంధ్ర - నంద్యాల : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అప్రజాస్వామికంగా ప్రజా వ్యతిరేకమైన జీవోలను తీసుకురావడం మానుకోవాలని జీవో నెంబర్ 1ని రద్దు చేయాలని సీపీఐ పోరాట ఫలితంగా హైకోర్టు రద్దు చేయడం హర్షనీయమని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబాఫక్రుద్దీన్ లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 1ని విడుదల చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా సభలు, సమావేశాలు, ధర్నాలు, రోడ్ షోలు నిర్వహించకుండా భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘించే విధంగా బ్రిటిష్ కాలం నాటి చట్టాలు తెచ్చినప్పటి జీవోను బ్రిటిష్ వారు కూడా అమలుపరచలేదని, అటువంటి జీవోను రాష్ట్ర ప్రభుత్వం అమలుపరచాలని చేయడం దుర్మార్గమైన ప్రజా వ్యతిరేకమైన చర్య అన్నారు.ఈ అంశంపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామకృష్ణ హైకోర్టులో పిల్ వేసిన తర్వాత, టిడిపి నేతలు విద్యార్థి, యువజన నాయకులు కూడ హైకోర్టులో పిటిషన్ వేసిన తర్వాత విచారణ హైకోర్టు జీవో నెంబర్ 1ని కొట్టివేయడాన్ని సీపీఐ నంద్యాల జిల్లా సమితి సంపూర్ణంగా స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పట్టణంలో వీధి కుక్కల బారి నుండి ప్రజలను కాపాడండి

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణంలోని 42 వార్డులలో విలయతాండవం చేస్తు ప్రజలను భయభ్రాంతు లకు గురి చేస్తున్న వీధి కుక్కలను వీధుల నుండి తరలించి ప్రజలకు రక్షణ కల్పించాలని సీపీఐ నాయకులు కోరారు. సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డికి వినతిపత్రం ఇవ్వడానికి పోగా కార్యాలయంలో ఏ అధికారి లేకపోవడం వలన ఫిర్యాదు బాక్స్ లో వేయడం జరిగిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్, సహాయ కార్యదర్శి జి సోమన్న, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు, డి శ్రీనివాసులు, సీపీఐ నాయకులు హుస్సేన్నా, సుబ్బరాయు డు, మాభాష రహిమాన్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని 42 వార్డులలో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయని, ఈ మధ్యకాలంలోనే చాంద్బాడా, హరిజనవాడ వైయస్సార్ నగర్ నడిగడ్డ ముల్లాంపేట విని కాలనీలో చిన్నారులను వీధి కుక్కలు విచక్షణారహితంగా కరవడం జరిగిందన్నారు. కావున పట్టణ ప్రజలను, చిన్నారులను వీధి కుక్కల బారిన పడకుండా మునిసిపల్ అధికారులు కాపాడాలని కోరారు.

రైతులకు లాభదాయకమైన గిట్టుబాటు ధర

విశాలాంధ్ర - నంద్యాల : మిర్చి రైతులకు లాభదాయకమైన గిట్టుబాటు ధర లభించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతం లోని నంద్యాల, కర్నూలు ఉమ్మడి జిల్లాల్లో అత్యధికంగా మిర్చి పంటలను సాగు చేసే రైతులున్నారని, మిర్చి దిగుబడులను మార్కెట్లో విక్రయించుకునేందుకు గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లేందుకు ఎంతో ప్రయాసలకు లోను కావడం జరుగుతుందని, ఈ విషయంపై గత ఏడాది నంద్యాలలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి మిర్చి రైతుల పక్షాన సమస్యలను తెలిపి నంద్యాలలో మిర్చి యార్డు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరడం జరిగిందని, తాను అడిగిన వెంటనే సభాసాక్షిగా సీఎం జగనన్న వెంటనే నంద్యాలలో మిర్చి యార్డు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మార్చి రెండవ తేదీ నుండి నంద్యాలలో మిర్చి యార్డు ప్రారంభించి రైతులకు లాభదాయకమైన గిట్టుబాటు ధరలను కల్పిస్తున్నామని, మిర్చి రైతులకు మేలు చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. శుక్రవారం నంద్యాల టెక్కే మిర్చి యార్డ్ ను ఎమ్మెల్యే, మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి , మేనేజర్ కల్పన, బోర్డు డైరెక్టర్లతో కలిసి పరిశీలించారు. మిర్చి యార్డులో రైతులకు పలు సౌకర్యాలను కల్పిస్తున్నామ న్నారు. రోజు రోజుకు నంద్యాల మిర్చి యార్డ్ దినదినాభివృద్ధి సాధిస్తుంద న్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చిమ్మ నాగన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మేనేజర్ కల్పన, మిర్చి రైతులు, ట్రేడర్లు పాల్గొన్నారు.

నర్సుల సేవలు అభినందనీయం

విశాలాంధ్ర- నందికొట్కూరు : అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా నందికొట్కూరు పట్టణములోని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న నర్సులకు శుక్రవారం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వి. రఘు రామమూర్తి శుభాకాంక్షలు తెలియజేసి శుక్రవారం పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రజల ఆరోగ్య సంరక్షణ కొరకు గణనీయ పాత్ర వహిస్తున్న వారిలో వైద్యులు, నర్సులు రోగులకు అపారమైన సేవలు అంది స్తున్నారనారు. వైద్య చరిత్రలో ఎనలేనిసేవలు అందిస్తున్నటువంటి నర్సుల సేవా చాలా అమూల్యమైనదన్నారు. జన్మనిచ్చి నటువంటి తల్లిదండ్రుల సేవల కంటే వైద్య చరిత్రలో ప్రజలకు సేవలో అందిస్తున్నటువంటి నర్సులు చాలా గొప్పవారన్నారు. ప్రపంచవ్యాప్తంగా కరోనా మహమ్మారి వల్ల లక్షలాది మంది ప్రజలు చనిపోతున్నప్పటికీ నర్సులు ప్రాణాల సైతం లెక్కచేయ కుండా కరోనా వచ్చిన వారికి వైద్య సేవలు ఇవ్వడం జరిగిందని అటు వంటి వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వకపోవడం చాలా బాధాకరమనారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు మహానంది, వీరేంద్ర, ఏఐటీయూసీ పట్టణ నాయకులు రాముడు,రాకేష్,డి.మున్న,శంకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - అవుకు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని బనగానపల్లి శాసనసభ్యుడు కాటసాని రామిరెడ్డి అన్నారు. మండలంలోని సుంకేసుల గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న బనగానపల్లె శాసనసభ్యుడు కాటసాని రామిరెడ్డి ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు ఏ విధంగా ఉంది అని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందు తున్నాయా లేదా అని కుటుంబ సభ్యులను విచారించి వారి యోగక్షేమాలను తెలుసుకొని మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ గ్రామ మొత్తం తిరిగారు. ప్రభుత్వము సంక్షేమము అభివృద్ధి రెండు కళ్లుగా పనిచేస్తుందని సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కోర్టు అధికారం ఖర్చు చేస్తుందని అన్నారు. నాడు నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీసుకువెళ్లిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. అవుకు జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి, కాటసాని తిరుపాల్రెడ్డి, చల్లా విక్రాంత్ రెడ్డి, చల్లా సాయి చరణ్ రెడ్డి, చల్లా చైతన్య రెడ్డి,సుంకేసుల ఉప సర్పంచ్ కైప పార్థసారథి రెడ్డి, కైప పెద్ద తులసి రెడ్డి, కైప చిన్న తులసి రెడ్డి, రైతు సంఘం నాయకుడు నాగేశ్వర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, గురెడ్డి వైసీపీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

విశాలాంధ్ర - నంద్యాల : వైయస్సార్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు.గోస్పాడు మండలం యాలూరు పంచాయతీ శ్రీనివాసపురంలో వైఎస్ఆర్ కాలనీని సందర్శించ డానికి వచ్చిన పంచాయతీ సెక్రెటరీ సుబ్బారావుకు సీపీఐ గోస్పాడు మండల కార్యదర్శి జి హరి, మహిళా మండల నాయకురాలు జి. లక్ష్మీదేవి, సీపీఐ నాయకులు, వైయస్సార్ కాలనీలో కరెంటు, రోడ్లు, వీధిలైట్లు మంచినీటి కుళా యిలు తదితర వసతులు కల్పించాలనే పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇచ్చారు.మహిళలు సుభద్ర, బిందురాణి, పెద్దక్క, వరలక్ష్మి పాల్గొన్నారు.

ఐటిఐల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లా కేంద్రమైన డోన్ ప్రభుత్వ ఐటిఐతో పాటు జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటిఐల్లో 2023-2024 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కన్వీనర్, ప్రిన్సిపాల్ పి.రాయపురెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు www.iti.ap.gov.in అను వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

నారా లోకేష్‌కు స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే



విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : శ్రీశైలం నియోజకవర్గ ంలోకి ప్రవేశించిన నారా లోకేష్ యువగళం పాద యాత్రకుటిడిపి ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ఘన స్వాగ తం పలికారు. 98వ రోజు శనివారం ఆత్మకూ రు పట్టణంలో పాద యాత్ర వివరాలు సాయ ంత్రం 3.30కె.స్టార్ గోడౌన్ క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం, 3.50 కరివేనలో స్థానికులతో సమావేశం,4.30ఆత్మకూరు బహిరంగ సభలోలోకేష్ ప్రసంగం,6.30 ఆత్మకూరు కోర్టురోడ్డులో లాయర్లతో సమావేశం, 6.40 ఆత్మకూరు ఎండిఓ ఆఫీసు వద్ద స్వచ్ఛ భారత్ అంబా సిడర్లతో సమావేశం, 6.50 ఆత్మకూరు గౌడ్ బంక్ సెంటర్లతో వ్యాపారు లతో సమావేశం, 7.05 ఆత్మకూరు ఎస్‌బిఐ వద్ద డ్వాక్రా మహిళలతో సమావేశం, 7.25 నంద్యాల క్రాస్ వద్ద ముస్లింలతో సమావేశం, 8.30 బ్రాహ్మణతాపురం రైతులతో సమావేశం, 9.20 నల్లకాల్వలో స్థానికుల తో మాటామంతీ,9.40చెంచుకాలనీలో స్థానికులతో మాటామంతీ, 9.55చెంచుకాలనీశివారువిడిదికేంద్రంలోబస చేయనున్నారు.

ఆర్.బి.కెలలో రైతు భరోసా అర్హుల జాబితా

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని ఆయా ఆర్ బి కే లలో వైయస్సార్ రైతు అర్హుల జాబితా ప్రదర్శించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆర్బికే నందు మండల వ్యవసాయ సలహా మండలి ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 -24 సంవత్సరానికి సంబంధించి వైయస్సార్ రైతు భరోసా అర్హుల జాబితా ఆర్.బి.కెలలో ప్రదర్శించామని, రైతులు తమ పేర్లను సరిచూసుకోవాలని తెలిపారు. అర్హులై ఉండి జాబితాలో పేర్లు లేకుంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. పిఎం కిసాన్ కోసం ఈకేవైసీ చేయించుకొని రైతులు ఎవరైనా ఉంటే ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు. అనంతరం గ్రామ వ్యవసాయం సహాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.విఎఏలు ఖరీఫ్,రబి లలో నిర్దేశించిన ఎరువుల పంపిణీ లక్ష్యాన్ని పూర్తిచేయాలని తెలిపారు.సమావేశంలో మండలం పశు వైద్య అధికారిని పద్మావతి,విఎఎలు సుబ్రహ్మణ్యం, సందీప్, వనిత,స్నేహ, చంద్ర, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - పాణ్యం : మండల పరిధిలోని నెరవాడ సమీపంలో గల ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో మూడవ తరగతి నుండి తొమ్మిది తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవా లని ప్రిన్సిపాల్ మేరీ సలోమి ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి ప్రవేశముల కొరకు లాటరీ పద్ధతి ద్వారా దరఖాస్తులు కోరుచున్నామన్నారు.కర్నూలు,నంద్యాల, ప్రకాశం జిల్లాలకు చెందిన గిరిజన విద్యార్థినీలు మాత్రమే అర్హులన్నారు. పాఠశాలలో ప్రవేశం పొందాలనుకునే గిరిజన విద్యార్థినిలు సంబంధిత పాఠశాలలో జూన్ 5వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మూడో తరగతి మినహా నాలుగు నుంచి తొమ్మిదో తరగతి వరకు ఎస్టీ బ్యాక్ లాక్ సీట్లను భర్తీ చేయడం జరుగుతుంద న్నారు. మూడో తరగతిలో 75 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. బ్యాక్ లాక్ ఖాళీలు నాలుగవ తరగతిలో 70 సీట్లు, ఐదవ తరగతి 66 సీట్లు,ఆరవ తరగతి 68 సీట్లు, ఏడవ తరగతి 53 సీట్లు,8వ తరగతి 47 సీట్లు, 9వ తరగతి 49 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. పై సమాచారం కొరకు ప్రిన్సిపాల్ 8106979149, ఆఫీస్ నెంబర్ 9441689453 నెంబర్లను సంప్రదించగలరన్నారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

యస్సీ పథకాలు ఎత్తేసిన దళిత ద్రోహం జగన్

విశాలాంధ్ర - పాములపాడు : జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత యస్సీలకు సంబంధించిన అన్ని పథకాలు తొలిగించిన దళిత ద్రోహి అని జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు, పాదయాత్రలో భాగంగా శుక్రవారం తుమ్మలూరు కృష్ణారావు పేట గ్రామాలలో మండలంలో నికి ప్రవేశించగా నంద్యాల పార్లమెంటు పరిధి అధ్యక్ష కార్యదర్శులు మాద్రా శివానందరెడ్డి, గౌరు వెంకటరెడ్డి తో పాటు మండల టిడిపి అధ్యక్షులు హరినథ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శేఖర్, మండల తెలుగు యువ నాయకుడు మధు కృష్ణ మరియు వివిధగ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు అక్కడ నుంచి జూటూరు, రుద్రవరం, పాములపాడు పాదయాత్ర సాగగా ప్రజలు అడుగడుగునా నీరాజనం పలికారు అనంతరం పాములపాడు మండల పరిధిలోని యుస్సిలతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎస్సీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు వైయస్సార్ ప్రభు త్వం వచ్చి జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత యస్సీల పథకాలను ఎత్తివేసి వాటికి సంబంధించిన నిధులను ఎస్సీ కాలనీలకు అభివృద్ధికి ఉన్న ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల కలిపి సుమారుల 40 వేల కోట్లు నవరత్న పథకాలకు మళ్లించి దళితులకు ద్రోహం చేశారని ప్రశ్నించిన వారిని కేసులు పెడుతూ దాడులు చేస్తున్నారని ఎస్సీలకు సంబంధించిన అంబెడ్కర్ విదేశీ విద్య పథకం పేరు తీసేసి జగన్ విదేశీ విద్య పథకం అని పేరు పెట్టుకోవడం అంబేద్కర్ ను అవమానించడమేఅనీ యస్సీలకు సంబంధించిన అసైన్డ్ భూములను దౌర్జన్యంగా లాంకుంటున్నారనీ అంతేకాకుండా యస్సీ లైన డాక్టర్ సుధాకర్ పిచ్చివాన్నిచేసి చంపేశారని, ఎమ్మెల్సీ అనంత బాబు కారు డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని చంపి డోర్ డెలివరి చేశారని, మాస్క్ పెట్టుకోలేదని ఒకరిని గుండు గీసి మరొకరు ఇలా చెప్పుకుంటూ పోతే దళితుల మీద విపరీతంగా దాడులు చేస్తున్నారని ఇంకా దుర్మార్గమైన పని ఏమిటంటే యస్సీల మీదనే యస్సీ అట్రాసిటీ కేసులు నమోదు చేసిన దుర్మార్గుడు జగన్ అని ఆయన విమర్శించారు, 2024 టిడిపి ప్రభుత్వం వచ్చిన తరువాత యస్సీ కార్పోరేషన్ ను పునరుద్ధరించి 28 పథకాలను ఎదాలాపంగా అమలు పరుస్తామనీ అంబేద్కర్ విదేశీ విద్య పథకం అమలు పరుస్తామనీ యస్సీ సబ్ ప్లాన్ నిధులను యస్సీ కాలనీల అభివృద్ధి కోసం వినియోగిస్తామని అందుకు మీరంతా తెలుగు దేశం పార్టీని గెలిపించాలని ఆయన తెలిపారు. ఆళ్లగడ్డ ఇన్చార్జి మాజీమంత్రి అఖిల ప్రియ, బనగానపల్లె ఇన్చార్జి బీసీ జనార్దన్ రెడ్డి,పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత్ర, ఎస్సీ రాష్ట్ర నాయకులు రాజు, స్థానిక నాయకులు తిమ్మారెడ్డి, రవీంద్రారెడ్డి, బండ్లమూడి వెంకటేశ్వరరావు,గోవిందు,శంకర స్వామి ఆయా గ్రామాల టిడిపి సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మహానందిలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర - మహానంది : మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వార్లను కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి రామచంద్ర కుటుంబ సమేతంగా శుక్రవారం దర్శించుకొని పూజలు నిర్వహించుకున్నారు.వీరికి ఆల య ఈవో కాపుచంద్రశేఖర్ రెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. రాహుకేతు పూజల తొలి టిక్కెట్ ను తీసుకుని భక్తులతో కలసి తొలిగా రాహుకేతు పూజలను నిర్వహించుకుని తరించారు.ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి రామచంద్ర మాట్లాడుతూ రాహుకేతువులను దర్శించే అవకాశం రావడం నా పూర్వజన్మ సుకృతం అని తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర - రుద్రవరం : పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఫారెస్ట్ సెక్షన్ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం డీఎఫ్ఓ వినీత్ కుమార్ ఆదేశాల మేరకు రుద్రవరం రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు ఆధ్వర్యంలో మండలంలోని హరినగరం గ్రామంలో పర్యావరణహిత జీవనశైలిలో భాగంగా గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ గ్రామంలో ఎవరు ప్లాస్టిక్ వస్తువులను వాడకూడదని దీనివల్ల జరిగే నష్టాలను వివరించారు.గ్రామంలో పర్యావరణం లో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు ఒక చెట్టును నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో బీట్ అధికారులు నాగేంద్రయ్య, రామకృష్ణ, ప్రొటెక్షన్ వాచర్ దానమయ్య, పంచాయతీ సెక్రెటరీ శివ కృష్ణ, వైసిపి నాయకులు నాగమణి గ్రామస్తులు పాల్గొన్నారు.

మండపాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మహానంది : రాహు కేతువు ప్రతిష్ఠ కార్యక్రమాల్లో మూడవరోజు ఉదయం నుంచి నాల్గవ కాలార్చన, ప్రతిష్ఠా హెూమాలు గర్త,రత్న,ధాతు, న్యాసములు,యంత్ర ప్రతిష్ఠ అనంతరం విగ్రహ ప్రతిష్ఠ, పూర్ణాహుతి,కలశ ఉద్వాసన,కుంభ ప్రదక్షిణలు,పూర్ణాభిషేకంతో పూర్తయింది. వేదపండితులు రవిశంకర్ అవధాని నాగేశ్వర శర్మ,రుత్వీకుల బృందం. ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహానంది పుణ్యక్షేత్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన రాహు కేతు మండప విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో శుక్రవారం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ప్రారంభిం చారు. రాహుకేతు మండపనికి సహకరించిన దాతలకు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే ముందుగా కామేశ్వరి సమేత మహానందీశ్వరుడి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం దేవస్థానంగోసంరక్షణ శాల నుంచి అర్హులైన గిరిజన చెంచు రైతులకు కోడేలు, ఆవులను అందజేసారు మహానంది ఆలయ అభివృద్ధి గురించి ఈఓతో చర్చించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర రెడ్డి ఐటీడీఏ పి ఓ రవీంద్ర రెడ్డి.మహానంది మండల అధ్యక్షురాలు బుడ్డా రెడ్డి గారి యశస్విని ఆలయ ధర్మకర్తలు గంగిశెట్టి మల్లికార్జున బుసకాని వెంకటేశ్వర్లు పార్వతమ్మ తపిల లచ్చమ్మ వైసీపీ నాయకులు గోపవరం పుల్లయ్య జడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి మాజీ సర్పంచ్ జయసింహ రెడ్డి అధికారులు పాల్గొన్నారు. నేటి నుంచి ప్రారంభమైన రాహుకేతు పూజలకు అవసరమైన 200 వెండి నాగపడిగెలను భక్తితో సమర్పించిన మహానంది దేవస్థానము ముఖ్య అర్చకులు రాజా రత్తయ్య బాబు స్వామి పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ శిల్పిని ఘన సన్మానం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాహు, కేతు దోష నివారణ కోసం ప్రతి ఒక్కరు ప్రత్యేకంగా శ్రీకాళహస్తికి వెళ్లి అక్కడ దోష నివారణ చేయించుకుంటారు. అయితే భక్తుల సౌకర్యార్థం మహానంది దేవస్థానం వారు కూడా రాహు, కేతు దోష నివారణ పూజలను ప్రారంభించారు. రాహు, కేతు విగ్రహాలు మరియు మండపం నిర్మాణం ను అద్భుతంగా తీర్చిదిద్దిన శిల్పి దురుగడ్డ శేఖరాచారిని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఆళ్లగడ్డ శ్రీ శారద శిల్పకళా మందిరం నిర్వాహకులు దురుగడ్డ రవీంద్రచారి కుమారుడైన శేఖరాచారి ఇటీవల యాదగిరిగుట్ట క్షేత్రంలో కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా సన్మానం అందుకున్నారు. మహానంది ఈవో చంద్రశేఖర్ రెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర - పత్తికొండ : పట్టణంలోని పార్వతి కొండ కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో పార్వతీ కొండ కాలనీవాసులతో కలిసి ఈఓఆర్డి నరసింహులుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో భూ పోరాటం చేసి పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసిన పార్వతి కొండ కాలనీలో 50కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, కాలనీవాసులు త్రాగునీటి సమస్య కారణంగాతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కాలనీ ఏర్పడి 18సంవత్సరాలు కావస్తున్న కాలనీలో కనీస వసతులు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. తక్షణమే పార్వతీ కొండ కాలనీకి త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీపీఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు కారన్న, శాఖ కార్యదర్శి నాగేంద్ర, ప్రజా సంఘాల నాయకులు అల్తాఫ్, నజీర్,వీరేష్,పవన్, మహబూబ్, నాగవేణి, రంగమ్మ, శివమ్మ, నాగమ్మ, పాల్గొన్నారు.

జీవో నెంబర్ ఒకటి రద్దు జగన్‌కు చెంపపెట్టు

విశాలాంధ్ర - కర్నూలు : శాంతియుతంగా ఆందోళనలు, రోడ్ షోలు, బహిరంగ సభలను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన జి.ఓ.నెం:1ను రాష్ట్ర హైకోర్టు కొట్టివేయడం పట్ల చేతి వృత్తిదారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.ప్రభుత్వం ప్రజలకు వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయాలపై ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు ఆందోళన చేపట్టడాన్ని రాష్ట్ర ప్రభుత్వం సహించలేక నియంతృత్వ పద్ధతుల్లో ప్రజాస్వామ్యాన్ని అణిచివేసి రాజ్యాంగ వ్యతిరేక చర్యలు చేపట్టడంలో భాగంగా జి ఓ నెం 1ని తీసుకుని అమలు చేసేందుకు పూనుకుంది. రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం ప్రజాస్వామ్య మనుగడ కోసం రద్దు చేయడం తో ఇప్పటికయినా జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తన తీరుని మార్చుకోవాలని చేతి వృత్తిదారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు ఒక ప్రకటనలో కోరారు.

పత్తికొండ : జీవో నెంబర్ ఒకటిని రద్దు చేస్తూ హైకోర్టు తీర్పుని ఇవ్వడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చెంపపెట్టని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను హరిస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం జీవో నెంబర్ ఒకటి తీసుకువచ్చి, రోడ్డు షోలు, బహిరంగ సభలు, ర్యాలీలు నిషేధమని అప్రజాస్వామి కంగా తీసుకువచ్చిన చీకటి జీవో రద్దు చేయాలని కోరుతూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ హైకోర్టులో పిటిషన్ వేయడం ఫలితంగానే హైకోర్టు జీవో నెంబర్ ఒకటి రద్దు చేస్తూ నేడు ప్రకటన చేయడం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టన్నారు. సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, జిల్లాసమితి సభ్యులు కారన్న, ప్రజా సంఘాలనాయకులు రంగన్న, నెట్టికంటయ్య, మాదన్న, పాల్గొన్నారు.

"తుషార బిందువులు" పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : పెద్దకడబూరు మండల పరిధిలోని హెచ్.మురవణి ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త గద్వాల సోమన్న రచించిన 34వ, కొత్త పుస్తకం 'తుషార బిందువులు' బాలగేయాల సంకలనం జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు డా.వెన్నపూస బ్రహ్మారెడ్డి, జాతీయ కార్యదర్శి జంపా కృష్ణ కిషోర్ చేతుల మీద,ప్రకృతి వైద్యశాల, పట్టాభిపురం,గుంటూరులో,జన విజ్ఞాన వేదిక మూడు రోజుల శిక్షణా తరగతులలో తొలి రోజు ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం కృష్ణకిషోర్‌కి జ్ఞాపిక రచయిత సోమన్న బహు కరించారు. పిదప అనతి కాలంలో 34పుస్తకాలు ప్రచురించడమే కాకుండా,బాలసాహిత్యంలో విశిష్ట సేవలకుగానూ గద్వాల సోమన్న సాహితీ సేవలు ముఖ్య అతిథులైన వక్తలు గొనియాడారు. ఈ కార్యక్రమంలో డా.సోమ శంకర్‌రెడ్డి,డా.కోటేశ్వరరావు,క్రిష్ణయ్య,రమణారావు ,సాహితీ మిత్రులు శ్రీనివాసరావు కోడెలల,జె.వి.వి రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

104 ఉద్యోగులను ఆప్కాస్‌లో విలీనం చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : 104 ఉద్యోగులను ఆప్కాస్‌లో విలీనం చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని 104 యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం డిఎంహెచ్ఓను కలసి వినతిపత్రాన్ని యూనియన్ నాయకులు అందించారు. మాట్లాడుతూ జీవో నెంబర్ 44, 59 ప్రకారం ఈఎస్ఐ పిఎఫ్‌లను సక్రమంగా అమలు చేయాలని, 104 యాజమాన్యం అరబిందో సంస్థ నే ఎంప్లాయర్ కాంట్రిబ్యూషన్ నిధిని చెల్లించాలని, మా న్యాయమైన డిమాండ్ల కోసం ఈనెల 15వ తేదీన జరిగే రాష్ట్ర కమిటీ సమావేశం అనంతరం ఉద్యమ కార్యాచరణ ఏర్పాటు చేసుకొని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని వారు తెలిపారు.

వాహనాల డ్రైవర్లకు ఒకరోజు శిక్షణ

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : కర్నూలు అంబేద్కర్ భవన్లోని వీస్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు దరగయ్య, శ్రీనివాసులు ఆధ్వర్యంలో రోడ్డుపై తిరిగే ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆటో డ్రైవర్లకు సూచించారు. ఈకార్యక్రమంలో వరప్రసాద్, వెంకట కృష్ణుడు, దాదాపుగా వందమంది ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో జగన్ పాలన దుర్మార్గపు పాలన

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం దుర్మార్గపు ప్రజా వ్యతిరేక పాలన కొనసాగి స్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి తెచ్చిన జీవో నెంబర్‌వన్‌ను రాష్ట్ర హైకోర్టు రద్దు చేయడం ఆయన పాలనకు చెంపపెట్టు అని రాష్ట్ర బిజెపి ఓబిసి మోర్చా జాతీయ కార్యదర్శి పార్థసారథి అన్నారు. శుక్రవారం మండలంలోని పీ. కోటకొండలో జరిగిన ఓ వివాహ కార్యక్రమంలో ఆయన పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై రాజ్యాంగబద్ధంగా ప్రజలు, ప్రతిపక్షాలు నిరసనలు తెలిపే హక్కు ఉందని అయితే జగన్మోహన్ రెడ్డి ప్రజలను ప్రతిపక్షాలను అణిచివేయాలని దుర్మార్గపు ఆలోచన చేయడం దారుణం అన్నారు. రాజ్యాంగబద్ధంగా వివిధ రాజకీయ పార్టీలు సభలు, సమావేశాలు, పాదయాత్రలు శాంతియుతంగా నిరసనలు తెలిపే హక్కు ఉందని తెలిపారు. హైకోర్టు జీవో నెంబర్ వన్ ను రద్దు చేయడం స్వాగతిస్తానన్నారు. పేద మధ్యతరగతి ప్రజలపై నిత్యవసర పెట్రోల్, డీజిల్, విద్యుత్, బస్సు చార్జీలు పెంచి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని విమర్శించారు. ఏ ప్రభుత్వమైనా రాజ్యాంగబద్ధంగా పాలన చేయాలని కోరుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణగిరి మండల బిజెపి ఉపాధ్యక్షులు గంగిరాయుడు, మండల బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్రిడ్జ్‌లో ఉంచిన నీరు త్రాగుతే సమస్యలు

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : నేటి జీవన విధానంలో చల్లని నీరు త్రాగడం వలన మానవులకు ఆరోగ్య సమస్యలు తప్పవని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. చల్లని నీరు ఎక్కువగా త్రాగటం వలన మెదడుకు ముప్పు ఏర్పడుతుందని, శరీరము హైడ్రేటెడ్‌గా ఉండటానికి కనీసం రోజుకి 8 నుంచి 10గ్లాసుల నీరు చాలా అవసరం అన్నారు. అయితే ఆ నీటిని సరైన ఉష్ణోగ్రత వద్ద త్రాగడం కూడా చాలా ముఖ్యం. అలా కాకుండా ఫ్రిడ్జ్ లో నుంచి తీసిన చల్లని నీళ్లు తాగితే అనారోగ్య సమస్యలు తప్పవని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు.

వీకర్ సెక్షన్ కాలనీలో మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర- కర్నూలు వైద్యశాల : కర్నూలు నగరంలోని వీకర్ సెక్షన్ కాలనీలో అమీలియా హాస్పిటల్ వారి సహకారంతో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ మెడికల్ క్యాంపులకు దాదాపుగా 200 మంది పేషెంట్స్ వచ్చారు. ముఖ్యంగా కంటి పరీక్షలు, షుగర్, బ్లడ్ ప్రెజర్, ఈసీజీ మరియు బ్లడ్ టెస్ట్ లు చేసి ఐదు రోజులకు సరిపోయే మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని హాస్పిటల్ వైద్యులు చెప్పారు. అవసరమైతే కంటి చికిత్సలు కూడా ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా చికిత్సలు చేస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో అమీలియా హాస్పిటల్ వైద్యులు, నర్సులు మరియు టెక్నీషియన్లుదితరులు పాల్గొన్నారు.

జీవన విధానంలో మానవునికి అధిక వ్యాధులు

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : కర్నూల్ నగరంలోని గాయత్రి స్టేట్ లో ఉన్న మిత్ర హాస్పిటల్ వైద్యులు పలచబడిపోతున్న మానవ సంబంధాలు అనే కార్యక్రమం పై ఓ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వినోద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి జీవన విధానంలో మానవులు అధిక వ్యాధులకు గురవుతున్నారు. వయసు పెరిగే కొద్దీ ఓర్పు,సహనం ఉండాల్సింది పోయి, వాటి స్థానంలోపగ,ద్వేషంపెంచుకుంటున్నారు. అలాకాకుండా ఒకరికొకరు మానవ సంబంధాలు పెంచుకుంటూ ఓ నలభై ఐదు నిమిషాలు ఉదయం పూట నడకను, వ్యాయామము క్రమంగా చేస్తే ఆరోగ్యం నిలకడగా ఉంటుందని చెప్పారు. రాబోయే రోజుల్లో ఉమ్మడి జిల్లాల్లో మిత్ర హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని వారు చెప్పారు.

ఆర్ట్, క్రాఫ్ట్, వ్యాయామ ఉపాధ్యాయులకు పెరగని జీతాలు

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : కర్నూలు జిల్లాలోని వివిధ పాఠశాలలో పనిచేస్తున్న ఆర్టు క్రాఫ్ట్ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు దాదాపుగా 250 మంది కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారు. వీరంతా గత పది సంవత్సరాలుగా తక్కువ జీతానికి పనిచేస్తున్నారు. సమగ్ర శిక్ష అధికారులకు పలుమార్లు జీతాలు పెంచమని వేడుకుంటున్న, వీరిని మాత్రం ప్రభుత్వ అధికారులు కానీ రాజకీయ నాయకులు గానీ ఏమాత్రం పట్టించుకోకపోవడం మనం చూస్తూనే ఉన్నాం. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు సాకులు చెబుతూ మమ్మలను పెడచెవిన పెట్టారు. మాకు జీతాలు పెంచకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడుతామని కర్నూలు జిల్లా ఆర్ట్ క్రాఫ్ట్, వ్యాయామ కాంట్రాక్టు ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

పాలకోవా, సోలార్, పశుసంరక్షణ కేంద్రం పరిశీలన

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : తడకనపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన పాలకోవా కేంద్రంతో పాటు ఉల్లి, టొమాటో సోలార్ డ్రైయర్‌లను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పరిశీలించారు. శుక్రవారం కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలోని ఏపీఎంఐపి పథకం కింద పొందిన పరికరాలను, పాలకోవా తయారీ యూనిట్లను, ఉల్లి, టొమాటో సోలార్ డ్రైయర్లను, పశువుల సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా ఏపీఎంఐపి పథకం కింద స్ప్రింక్లర్స్ పొందిన లబ్ధిదారుడు శరత్ ఇంటికి వెళ్ళి అతనితో మాట్లాడుతూ స్ప్రింక్లర్స్ ఉపయోగం పట్ల అవగాహన ఉందా , ప్రస్తుతానికి ఏ పొలానికి వాడుతున్నారు, స్ప్రింక్లర్స్ ఎంతకి కొన్నారు.ఎంత సబ్సిడీ వచ్చింది అని ఆరా తీయగా లబ్ధిదారుడు వివరిస్తూ స్ప్రింక్లర్స్ ఉపయోగం పట్ల అవగాహన ఉందని ప్రస్తుతానికి వేరుశనగ, ఉల్లి పొలాలకు వాడుతున్నామని 17 వేల రూపాయలతో కొన్నడం జరిగిందని అందులో 13 వేల రూపాయల సబ్సిడి ఇచ్చారని తెలిపారు. ఇక్కడ ఇప్పటివరకు 12 మందికి స్ప్రింక్లర్స్ ఇవ్వడం జరిగిందని ఏపీఎంఐపి పిడి కలెక్టర్ కి తెలిపారు. వైఎస్సార్ యంత్రా సేవ పథకం కింద క్లస్టర్ హైరింగ్ సెంటర్ గ్రూప్ ల ద్వారా పొందిన ట్రాక్టర్, రౌటర్లు ఇతరులకు రెంట్ రూపంలో 10 శాతం తగ్గించి ఇవ్వడం జరుగుతుందని వాటి ద్వారా వచ్చిన సొమ్మును మరల తిరిగి బ్యాంకు ద్వారా పొందిన లోన్ కి సంబందించిన ఇన్స్టాల్మెంట్ చెల్లించడం జరుగుతుందని కలెక్టర్‌కి వివరించారు. తడకనపల్లె పాలకోవా కేంద్రంలో పాలకోవా చేసే విధానాన్ని పరిశీలిస్తూ 20లీటర్ల పాలకు 5 కిలోల చక్కెరకు ఎన్ని కేజిల పాలకోవా వస్తుందని గ్రామైఖ్య సంఘం లీడర్ జుబేదాని అడగగా 8 కిలోల పాలకోవా వస్తుందని, ఎవ్వరికైనా నెయ్యి కావాలని లేదంటే స్పెషల్ గా బెల్లం పాలకోవా కావాలని ఆర్డర్ లు వస్తే అవి కూడా చేస్తామని కలెక్టర్‌కి తెలిపారు. పాలు ఎక్కడి నుంచి తీసుకుని వస్తారని జుబేదాని అడగగా ఇక్కడ దగ్గర్లో ఉన్న పశువుల హాస్టల్లో నాలుగు గ్రూపులకు కలిసి 80 బర్రెలు ఉన్నాయని అక్కడి నుండి పాలు తీసుకొని వస్తామని తెలిపారు. బాయిలర్ మిషన్ తక్కువ బడ్జెట్ కి ఇప్పించినట్లైతే ఇంకా ఎక్కువమంది పాలకోవా కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారని కలెక్టర్ దృష్టికి జుబేదా తీసుకొని రాగా అందుకు తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పశువుల హాస్టల్ తనిఖీ చేస్తూ బర్రెలను కడగడం, పాలు పితకడం మరియు దాణా వేయడం వంటి పనులు ఎవరు చేస్తారని అదే విధంగా రోజుకి ఎన్ని లీటర్ల పాలు వస్తాయి, పేడను ఏ విధంగా ఉప్పయోగిస్తున్నారని జుబేదా ను ఆరా తీశారు .ఇక్కడ పని వాళ్ళను ఏర్పాటు చేశామని మొత్తం వాళ్లే చూసుకుంటారని వాళ్లకి నెలకి 15 వేల వేతనం ఇస్తున్నామని రోజుకు 300లీటర్ల పాలు వస్తాయని అవి మొత్తం పాల్కోవా కి ఉప్పయోగిస్తామని, పేడను రైతులు ఎరువులకు ఉపయోగిస్తారని కలెక్టర్ కి వివరించారు. పశువులకు దాణా వేసే గడ్డికి రసాయన ఎరువులు వాడకుండా వేసినట్లయితే ఆర్గానిక్ గా పాలు మరియు పాలకోవా తయారికి ఉపయోగపడడమే కాకుండా వాటిని కొనుగోలు చేయడానికి ప్రజలు మరింత మక్కువ చూపిస్తారని కలెక్టర్ జుబేదాకి సూచించారు. ఉల్లి, టొమాటో సోలార్ డ్రైయర్లను తనిఖీ చేస్తూ వాటిని కట్ చేస్తున్న విధానాన్ని డ్రై చేస్తున్న విధానాన్ని పరిశీలిస్తూ ఉల్లి కి సంబంధించి రోజుకు ఎన్ని బ్యాగులు కట్ చేస్తారని మీరు వాటిని డ్రై చేసిన తర్వాతఆనియన్ ఫ్లెక్స్ మహారాష్ట్రకి సంబంధించిన ఎస్4ఎస్ టెక్నాలజీ వారికి ఇచ్చేటపుడు తయారు నిమిత్తం ఛార్జీల ఇవ్వడంతో పాటు మీకు అయిన కరెంట్ బిల్ కూడా కలిపి ఇస్తున్నారా లేదా అని అక్కడ ఉన్న సభ్యులను అడగగా రోజుకి నాలుగు బ్యాగులు కట్ చేస్తామని వాటిని డ్రై చేసిన తర్వాత ఆనియన్ ఫ్లెక్స్ ప్యాక్ చేసి అమ్మేటప్పుడు కరెంట్ బిల్‌తో కలిపి డబ్బులు చెల్లిస్తారని కలెక్టర్‌కి వివరించారు.డిఆర్డీఏ పిడి వెంకట సుబ్బయ్య, ఏపీఎంఐపీపీడీ ఉమాదేవి,తడకనపల్లిగ్రామైఖ్యసంఘంలీడర్‌జుబేదాల పాల్గొన్నారు.

సీబీఎస్ఈ ఫలితాలలో 100% శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ 10వ,12వ తరగతి పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. సీబీఎస్ఈ బోర్డు శుక్రవారం ఫలితాలను ప్రకటించింది. విద్యార్థులు సీబీఎస్ఈ బోర్డు అధికారిక వెబ్‌సైట్ ద్వారా తమ రిజల్ట్స్‌ను చెక్‌చేసుకోవచ్చుని,తమ రోల్ నంబర్‌తో పాటు స్కూల్ నంబర్, అడ్మిట్ కార్డ్ ఐడీని ఎంటర్ చేసి స్కోరుకార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చుని,వీటితో పాటు డిజిలాకర్, పరీక్షా సంగమ్ వెబ్ సైట్ల ద్వారా కూడా తమ ఫలితాలను చెక్ చేసుకోవచ్చున్నీ,ఈ ఏడాది సీబీఎస్ఈ 10వ,12వ తరగతి ఫలితాల్లో జవహర్ నవోదయ విద్యాలయంలో 100% శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు,10వ తరగతి లో మొదటి ర్యాంక్ ఎస్. మన్సూర్ వలి ,రెండవ ర్యాంక్ యం.క్రిష్ణ కీర్తన, మూడవ ర్యాంక్ కె.ఝాన్సీ రాణి అలాగే 12వ తరగతిలో మొదటి ర్యాంక్ బి. సందీప్ , రెండవ ర్యాంక్ ఎస్. మెహ సుచిస్మిత , మూడవ ర్యాంక్ ఎమ్. దివ్య శ్రీ సాధించారు. ప్రిన్సిపాల్ కె. సాగరిక గారు మాట్లాడుతూ విద్యార్థులందరికీ, 10వ,12వ తరగతి బోధించిన ఉపాధ్యాయులకు,తల్లి దండ్రులకు, పి.టి.సి మరియు ఉపాధ్యాయేతర సిబ్బందికి ప్రిన్స్ పాలు సాగరిక శుభాకాంక్షలు తెలియజేశారు.

స్పందన అర్జీలను త్వరితగతిన పరిష్కరించండి

విశాలాంధ్ర - కర్నూలు : జగనన్నకు చెబుదాంకు ఫిర్యాదులను సీరియస్ గా తీసుకోవాలని సచివాలయ సిబ్బందిని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఆదేశించారు.శుక్రవారం కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలోని గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. సచివాలయ పరిధిలో ఎన్ని ఇళ్లు ఉన్నాయని వెల్ఫేర్ అసిస్టెంట్ అడుగగా మొత్తం 993 ఇళ్లు ఉన్నాయన్నారు. 384 మంది వివిధ రకాల పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సచివాలయ పరిధిలో ఎన్ని అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని ఏఎన్ఎంను ఆరా తీశారు, మొత్తం 4 కేంద్రాలు ఉన్నాయని ప్రతి అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తూ ఉండాలన్నారు. గ్రామాల్లో ఉన్న చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేర్చాల్సిన బాధ్యత ఏఎన్ఎం మీద ఎంతో ఉందని, జాబ్ చార్ట్ ప్రకారం విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏఎన్ఎంకు సూచించారు. అంగన్వాడీలోని డేటా పిహెచ్సిలోని డేటా ఒకే విధంగా ఉండేలా చెక్ చేసుకోవాలని, బాల్య వివాహాలు జరగకుండా చూడాలని ఏఎన్ఎంను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3గం.ల నుంచి సా.5గం.ల వరకు నిర్వహించే స్పందన అర్జీల కార్యక్రమం ద్వారా అర్జీలు స్వీకరించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. కలెక్టర్ వెంట కల్లూరు తహశీల్దార్ రమేష్ బాబు, ఎంపిడిఓరమణమూర్తి పాల్గొన్నారు.

జూన్ మాసంలో పత్తి విత్తన సాగుకు అనువైనది

విశాలాంధ్ర - పెద్దకడబూరు : పత్తి విత్తన సాగుకు జూన్ మాసం అనువైనదని ఆదోని సహాయ వ్యవసాయ సంచాలకులు గిరీష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక రైతు భరోసా కేంద్రం నందు వ్యవసాయ సలహా మండలి సమావేశం మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో అవసరమయ్యే విత్తనాలు, ఎరువులు రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించడానికి ఈనెల 15వ తేదీ నుండి రిజిస్ట్రేషన్ ప్రారంభమవుతుందని తెలిపారు. భూ యజమాని తన పొలం సాగుచేసుకొను కౌలు దారులకు కౌలు పత్రం పొందడానికి అవసరమయ్యే అంగీకార పత్రం మీద సంతకం చేసి కౌలు రైతులకు సహకరించాలని కోరారు. పత్తి విత్తనాలు నాటు కోవడానికి మే నెల అనువైనది కాదని, జూన్ మాసంలో నేల పూర్తిగా చల్లబడిన తరువాత మాత్రమే విత్తనాలు నాటుకోవాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ నందు రైతులు ఉచితంగా విత్తన పరీక్షలు చేపించుకోవచ్చునని, రైతులు పండించిన సొంత విత్తనం కానీ విత్తన దుకాణాలలో కొన్నవి కానీ పరీక్ష నిమిత్తం ఆదోని పరీక్ష కేంద్రానికి పంపవచ్చన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవటానికి సంబంధిత రైతు భరోసా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలన్నారు. అలాగే ఈ నెల చివరి వారంలో విడుదలయ్యే రైతు భరోసా లబ్ధిదారులు జాబితా కోసం ఆర్బీకే సిబ్బందిని సంప్రదించాలని కోరారు. సామాజిక తనిఖీ నిమిత్తం జాబితా ప్రదర్శించడం జరిగిందని, ఏవైనా పొరపాట్లు ఉంటే ఈ నెల 15 లోపు తమ దృష్టికి తీసుకోరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఇందు, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

మొక్కుబడిన సాగిన సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - పాములపాడు : నంద్యాల జిల్లా మండల కేంద్రమైన పాములపాడులోని ఎంపీడీవో కార్యాలయమందు సమావేశ భవనంలో ఎంపీపీ సరోజినీ వర్ధిన్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది 14 గ్రామ పంచాయతీల సర్పంచులకు గాను 4 మాత్రమే హాజరవ్వడం 13 ఎంపీటీసీల గానం 8 మంది మాత్రమే హాజరవడంతో వచ్చిన వారు కూడా ఎలాంటి సమస్యలు తెలుపుకోవడంతో పలువురు అధికారులు చర్చించుకోవడం విశేషం దీనికి కారణం పంచాయితీ నిధులు లేకపోవడం దానివల్ల సమావేశాలకు పోయి ఏం చేసేది అని వచ్చినవారు చర్చించుకోవడం విశేషం దీంతో అధికారులు తమ శాఖలకు సంబంధించి తూతు మంత్రంగా వినిపించి ముగించేశారు, ఈ సమావేశంలో ఆయా శాఖలఅధికారులు, కార్యదర్శులు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు నడిగడ్డలో 102 వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కౌన్సిలర్ ఆరిఫ్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి గడప గడప తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ కరపత్రాలను లబ్ధిదారులకు అందించారు. వైయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను వాలంటరీ ద్వారా ఇంటి వద్దకు పంపించడం ఎంతో సంతోషంగా ఉందని వార్డు ప్రజలు తెలిపారు. అలాగే వార్డులో ఉన్న చిన్న చిన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో వాటిని అక్కడే ఉన్న మున్సిపల్ అధికారులకు తెలిపి వాటిని సత్వరమే పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాభూన్నిసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్ పాము షావలి, కౌన్సిలర్లు, వార్డు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఫలితాల్లో కట్టమంచి ప్రభంజనం

విశాలాంధ్ర - కర్నూలు : కర్నూలు పట్టణ సమీపాన గల శ్రీచైతన్య అకడమిక్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో నడపబడుతున్న సీ.ఆర్.ఆర్ సెకం డరీ పాఠశాల (కట్టమంచి క్యాంపస్)లో సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాల్లో 100%. ఉత్తీర్ణత సాధించారు. వీ.రాజారెడ్డి, (20120644) అనే విద్యార్థి 483/500 మార్కులతో జిల్లాలో టాప్‌లో నిలిచారు. 400మార్కులకు పైగా 27మంది విద్యార్థులు వున్నారు. ఈ మార్కులు సాధించిన రాజారెడ్డిని ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరినీ కర్నూలు జిల్లా ఏజీఎమ్ సురేష్,ఆర్.రంగారెడ్డి,ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి, డీన్ పవన్,ఉపాధ్యాయ బృందం ఫలితాలను సాధించిన విద్యార్థులందరినీ ప్రత్యేకంగా అభినందించారు.

సబ్సిడీతో జింకు,జిప్సంను అందజేయాలి

విశాలాంధ్ర - సి.బెళగల్ : రైతులకు నూరు శాతం సబ్సిడీతో జింకు మరియు జిప్సం ను అందజేయాలని సి.బెళగల్ మండల రైతులు మండల వ్యవసాయ అధికారిని కోరారు. శుక్రవారం మండల కేంద్రమైన సి.బెళగల్‌లోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయం నందు మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సలహా కమిటీ సభ్యులు మరియు రైతులు రైతులకు జింకు మరియు జిప్సంను 100% సబ్సిడీతో అందజేయాలని వారు వ్యవసాయ అధికారిని కోరారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వ్యవసాయ పద్ధతులను గురించి వ్యవసాయ సలహా కమిటీ సభ్యులకు మరియు రైతులకు ఆయన తెలియజేశారు. ఏ విధంగా 50 శాతం సబ్సిడీతో జీలుగు విత్తనాలు మరియు పిల్లి పెసర విత్తనాలను రైతులకు ఇవ్వడం జరుగుతుందని కావున రైతులు తమ గ్రామంలోని రైతు భరోసా కేంద్రాల్లోని గ్రామ వ్యవసాయ సహాయకులను సందర్శించి మీ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా ఆయన రైతులకు సూచించారు. అలాగే యూరియా ఎరువులు కూడా రైతు భరోసా కేంద్రంలో ముందుగానే నిలువ ఉంచడం జరిగిందని అలాగే వేరుశెనగ, కందుల విత్తనాల పైన 33% సబ్సిడీ ధరతో రైతులకు ఇవ్వడం జరుగుతుందని ఆయన రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు సలహా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాబు కంటే జగనే మిన్న

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : కర్నూల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్ తన కార్యాలయంలో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కంటే మా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 100రెట్లు మేలు అన్నారు. ఇలాంటి నారా లోకేష్‌లు ఎన్ని పాద యాత్రలు చేసినా చంద్రబాబు ఎన్ని సభలు పెట్టి మాట్లాడిన ఆంధ్రప్రదేశ్ ప్రజలు నమ్మేవారు ఎవరు లేరన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని రెండు లోక్సభ స్థానాలు మరియు 14 శాసనసభ నియోజక వర్గాలు అన్నింటిలోనూ విజయం సాధించడం ఖాయమని చెప్పారు.

ఎన్ని శక్తులు ఏకమైన వైసీపీనీ ఓడించలేరు

విశాలాంధ్ర - చాగలమర్రి : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్ని శక్తులు ఏకమై పోటీ చేసిన ప్రజాబలం ఉన్న మా నాయకుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని మాజీ మండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజెంద్రారెడ్డిలు ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం నంద్యాల జిల్లా చాగలమర్రిలోని వాసవి జూనియర్ కళాశాలలో ఆర్యవైశ్య వైసిపి నాయకుడు రాచమ డుగు రమణ గుప్తా రాష్ట్ర మహిళా సాధికారత సంస్థ డైరెక్టర్ బాల విద్య దంపతుల కుమారుడు సాయి నిమేష్ వివాహ వేడుకలకు వారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడమే గాక, ఇవ్వని హామీలను కూడా అమలు చేశారని ప్రశంసించారు . నవరత్నాల ద్వారా ప్రతి కుటుంబానికి మేలు జరిగిందని వారు తెలిపారు. అందుకే ప్రజల మధ్యకు తాము ధైర్యంగా వెళ్లగలుగుతున్నామన్నారు. గత తెలుగుదేశం పాలనలో పచ్చ చొక్కాల వారికే సంక్షేమ పథకాలు అందించి అర్హులైన పేదలకు తీరని అన్యాయం చేశారని వారు ఆరోపించారు. తెలుగుదేశం ఎన్ని కుట్రలు పన్నాగాలు చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో ఓడించలేదని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, మండలాధ్యక్షుడు వీరభద్రుడు, మండల ఉపాధ్యక్షుడు ముల్లా రఫీ, మండల కోఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం , ఎంపీటీసీ సభ్యులు పత్తి నారాయణ, లక్ష్మిరెడ్డి, ఫయాజ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ముల్లా జాబీర్ , సాగునీటి సంఘ అధ్యక్షుడు శేష రమేష్, తోడేండ్లపల్లి సర్పంచ్ గోవిందయ్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రామగురివిరెడ్డి, వైసిపి నాయకులు రాచమడుగు చెంచు సుబ్బారావు, బచ్చు సుబ్రహ్మణ్యం, మెడికల్ స్టోర్ నాగేంద్ర, ఐడియా బాబు, శేఖర్, గేట్ల మహబూబ్ సాబ్ , వెంకట సుబ్బారెడ్డి, ముల్లా ఖాదర్బాషా, ముల్లా ఇబ్రహీం, ముల్లా బ్రాందీన్, అబ్దుల్లా పాల్గొన్నారు.